# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 56 | బుధవారం 29, అక్టోబర్ 2025 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com


# తెలంగాణకు హై అలర్ట్

## తీరాన్ని తాకిన మొంథా

**బంగాళాఖాతంలో 'మొంథా' తుఫాన్ తీరాన్ని తాకింది**
**ఖమ్మం, వరంగల్ జిల్లాలకు రెడ్ అలెర్ట్**
**పలు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్**
**వెల్లడించిన వాతావరణశాఖ**

**హైదరాబాద్, ప్రజాస్వరం :**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం రాష్ట్ర ప్రజలకు కీలక హెచ్చరిక జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడి, ఈశాన్య దిశగా కదులుతున్న 'మొంథా' తుఫాన్ అర్ధరాత్రి తీరాన్ని తాకినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. తీరాన్ని తాకే సమయంలో తుఫాన్ తీవ్ర ప్రభావం ..మిగతా 3లో





# సినీ కార్మికుల శ్రమ నాకు తెలుసు

## ఆస్కార్ స్థాయికి తెలుగు పరిశ్రమ వెళ్లింది అంటే కారణం కార్మికులే

**తమ్మిడిహెట్టి ప్రణాళికలు సిద్ధం చేయండి**

- సుందిళ్ల వరకు నీటి తరలింపు
- 80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు
- చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

02

**హాలీవుడ్‌ను ఇక్కడికి తీసుకువచ్చే బాధ్యత నాది**
**చిన్న సినిమాలను తక్కువచేసి చూసే ప్రసక్తే లేదు**
**ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుమీద గద్దర్ ఫిల్మ్ అవార్డ్‌ను ప్రకటించిన**
**చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తున్నాం**
**సినీ కార్మికుల శ్రమ నాకు తెలుసు**
**అధికారంతో నాకళ్లు మూసుకుపోలేదు**
**కార్మికుల కష్టాలు నాకు తెలుసు**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

యూసుఫ్‌గూడలో నిర్వహించిన సినీ కార్మికుల అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సినీ కార్మికుల శ్రమ నాకు బాగా తెలుసు. మీ కష్టాలు తెలుసుకోలేనంతగా నా కళ్లూ మూసుకోలేదు" అని పేర్కొన్నారు. సినీ పరిశ్రమకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సీఎం హామీ ఇచ్చారు. "ఒకప్పుడు సినీ పరిశ్రమ అంటే మద్రాసే అనుకునే వారు. కానీ, నేడు తెలుగు సినిమా ఆస్కార్ అవార్డుల వరకు వెళ్లగలిగింది. ఈ గౌరవం తెర వెనుక కష్టపడే కార్మికుల శ్రమ ఫలితమే" అని రేవంత్ అభినందించారు.

నిలిచిపోయిన నంది అవార్డులను ప్రజా యుద్ధ నౌక గద్దర్ పేరుతో అవార్డులను



ఇస్తున్నామని సీఎం తెలిపారు. "హాలీవుడ్ కూడా తెలంగాణకు వచ్చి షూటింగ్ చేసుకునేలా మారాలి. చిన్న సినిమాలను తక్కువ చేసి చూసే ప్రసక్తే లేదు. ఐటీ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, సినిమా పరిశ్రమకూ ..మిగతా 2లో

# డీప్‌ఫేక్‌ల యుగంలో సేఫ్ వర్డ్

## మీ భద్రతకు కవచం

**డీప్‌ఫేక్‌ల దాడి.. భద్రతకు కొత్త సవాలు**
**'సేఫ్ వర్డ్'.. మోసాలపై ప్రభావవంతమైన రక్షణ**
**ప్రజలకు హెచ్చరిక జారీ చేసిన సీపీ సజ్జనార్**
**అవగాహన, జాగ్రత్త - ఏఐ మోసాలపై అతి పెద్ద ఆయుధం : సజ్జనార్**



**హైదరాబాద్, ప్రజాస్వరం**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు మన జీవితంలోని ప్రతి కోణానికీ చేరింది. కానీ ఈ టెక్నాలజీ ఎంత శక్తివంతమైందో, ..మిగతా 2లో



# 1.27 ఎకరాల స్థలాన్ని కాపాడిన హైడ్రా

**ప్రజావాణిలో ఫిర్యాదుల ఆధారంగా ఆక్రమణల తొలగింపు**
**సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన**
**హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్కును కాపాడిన హైడ్రా**
**చందానగర్ సర్కిల్ పరిధిలో 700 గజాల స్థలానికి ఫెన్సింగ్**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

హైదరాబాద్ నగరంలో హైడ్రా పలు ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించింది. ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల మేరకు, సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలిన అనంతరం ..మిగతా 2లో



# హరీశ్‌రావుకు పితృవియోగం

**బీఆర్ఎస్‌లో దుఃఖ వాతావరణం**
**జూబ్లీహిల్స్ ప్రచార కార్యక్రమాలు రద్దు**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు కుటుంబంలో తీవ్ర విషాదం ..మిగతా 2లో

# మా సిద్ధాంతం ఓడిపోలేదు.. ఓడించడం ఎవరితరం కాదు

**తెలంగాణ డీజీపీ ముందు లొంగిపోయిన మావోయిస్టు కీలక నేత ప్రసాదరావు అలియాస్ చంద్రన్న**
**రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాశ్**
**మావోయిస్టు లొంగుబాటులో తెలంగాణ SIB కీలక ఆపరేషన్**
**సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు చంద్రన్న అజ్ఞాతం వీడారు**
**జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నారు**
**చంద్రన్న కేంద్ర కమిటీలో కీలక సభ్యుడిగా పనిచేశారు. -డీజీపీ శివధర్‌రెడ్డి**



**హైదరాబాద్, ప్రజాస్వరం**

తెలంగాణ డీజీపీ ముందు మావోయిస్టు కీలక నేత ప్రసాదరావు అలియాస్ చంద్రన్న లొంగిపోయారు. ఆయన తో పాటు రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాశ్ కూడా డీజీపీ ముందు లొంగిపోయారు. అయితే.. మావోయిస్టు లొంగుబాటులో తెలంగాణ SIB కీలక ఆపరేషన్ నిర్వహించింది. పార్టీ ఐడిలయాలజీ ని నిర్మించిన పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్న ..మిగతా 2లో

# హైదరాబాద్ అభివృద్ధి కోసం బిజెపిని గెలిపించండి

**జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఉధృత ప్రచారం**
**పాదయాత్రలతో ఓటర్ల దగ్గరకు నేతలు**
**తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు నేతృత్వంలో మాస్ క్యాంపెయిన్..**
**పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి..**



**హైదరాబాద్, ప్రజాస్వరం**

జూబ్లిహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రచారాన్ని ముమ్మరం చేసింది. మంగళవారం నియోజకవర్గంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు ..మిగతా 2లో

# రేవంత్ డైరెక్షన్‌లో కవిత

**ప్రజలు ఆమెను పట్టించుకోరు**
**జాగృతి యాత్ర తీహార్ జైలుకు దారి తీస్తుంది**
**ఆమె గతంలో బెదిరింపులతో డబ్బు వసూలు చేశారు**
**బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శలు**



02

## డీప్‌ఫేక్‌ల యుగంలో 'సేఫ్ వర్డ్'
# మీ భద్రతకు కవచం

మొదటిపేజీ తరువాయి



అంతే ప్రమాదకరంగా కూడా మారుతోంది. ముఖ్యంగా డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా మన ముఖం, మన గొంతును కూడా కచ్చితంగా నకిలీగా సృష్టించడం సాధ్యమైంది. ఇప్పుడు ఎవరికైనా మీ వీడియో లేదా వాయిస్‌ను వాడి, మీరు మాట్లాడుతున్నట్టుగా నకిలీ సందేశాలు పంపడం, వీడియోలు తయారు చేయడం లేదా కాల్స్ చేయడం సాధ్యమవుతోంది. దీంతో వ్యక్తిగత, ఆర్థిక మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి.

తాజాగా పలు దేశాల్లోనే కాకుండా మన దేశంలో కూడా డీప్‌ఫేక్ ఆధారంగా మోసాలు జరుగుతున్నాయి. కొంతమంది మోసగాళ్లు మీ స్నేహితులు, బంధువులు, సహచరులు లేదా అధికారులుగా నటిస్తూ డబ్బు లేదా వ్యక్తిగత సమాచారం తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి మోసాలను గుర్తించడం చాలా కష్టంగా మారింది, ఎందుకంటే అవి నిజంగా ఉన్నట్లే కనిపిస్తాయి. ఇలాంటి మోసాల నుంచి రక్షణ పొందేందుకు ఒక సులభమైన కానీ అత్యంత ప్రభావవంతమైన పద్ధతి 'సేఫ్ వర్డ్'. అది మీరు మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా సహచరులతో మాత్రమే పంచుకునే ఒక ప్రత్యేక పదం లేదా సంకేతం. ఏదైనా అనుమానాస్పద కాల్ లేదా మెసేజ్ వస్తే, ఆ వ్యక్తి నిజమా కాదా తెలుసుకోవడానికి ఆ 'సేఫ్ వర్డ్' అడగాలి. సేఫ్ వర్డ్ ఎలా ఉపయోగించాలంటే.. మీకు అత్యంత నమ్మకమైన వారితో ఒక ప్రత్యేక సేఫ్ వర్డ్ నిర్ణయించుకోండి. అనుమానాస్పద కాల్ లేదా మెసేజ్ వచ్చినప్పుడు ఆ వర్డ్ అడిగి ధృవీకరించండి. ఆ సేఫ్ వర్డ్‌ను బయట ఎవరితోనూ పంచుకోకండి. బ్యాంక్ వివరాలు, OTPలు లేదా వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకండి. AI మన జీవితాన్ని సులభతరం చేస్తుంది, కానీ అదే AI మన భద్రతకు ప్రమాదం కావచ్చు. టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండటం, కొత్త మోసాలపై అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం. 'సేఫ్ వర్డ్' వంటి చిన్న జాగ్రత్త - పెద్ద ప్రమాదాల నుంచి మిమ్మల్ని కాపాడగలదు.

# హరీశ్‌రావుకు పితృ వియోగం

హైదరాబాద్, ప్రజాస్వరం

నెలకొంది. హరీశ్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతిచెందారు. ఈ నేపథ్యంలో పార్టీ నేడు జూబ్లీహిల్స్‌లో జరగాల్సిన అన్ని ప్రచార కార్యక్రమాలను రద్దు చేసింది. ఈ నిర్ణయాన్ని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రకటించారు. కేటీఆర్ మాట్లాడుతూ, "హరీశ్‌రావుకుఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాం. సత్యనారాయణ రావు పార్టీ అభివృద్ధికి పరోక్షంగా ఎంతో మద్దతు అందించారు. వారి మరణం బీఆర్‌ఎస్ కుటుంబానికి పెద్ద లోటు," అని పేర్కొన్నారు. మరోవైపు కేటీఆర్, బీఆర్‌ఎస్ కీలక నేతలు హరీశ్‌రావు నివాసానికి చేరుకుని పార్థివదేహానికి నివాళులు అర్పించారు. సత్యనారాయణ సేవలను స్మరించుకున్నారు. ఆయన సాధారణ వ్యక్తి అయినప్పటికీ ప్రజా సేవా విలువలను తన కుమారుడికి బోధించిన విధానం ఎంతో ప్రేరణాత్మకమని నాయకులు అన్నారు.తన్నీరు సత్యనారాయణ గారు సిద్దిపేట ప్రాంతంలో ప్రజలకు ఆప్యాయంగా మెలుగుతూ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేవారు. హరీశ్‌రావు రాజకీయ ప్రస్థానానికి ఆయన దృఢమైన బలం అని పలువురు గుర్తుచేశారు. సత్యనారాయణ మృతితో సిద్దిపేటలో కూడా విషాద వాతావరణం నెలకొంది. ప్రచార కార్యక్రమాల రద్దుతో పాటు, పార్టీ ప్రధాన కార్యాలయంలో కూడా ఒకరోజు సంతాప దినం పాటించనున్నట్లు బీఆర్‌ఎస్ వర్గాలు తెలిపాయి. సత్యనారాయణ అంత్యక్రియలు హైదరాబాద్ లోని మహాప్రస్థానంలో నిర్వహించనున్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి మృతదేహానికి నివాళి అర్పించారు.



# టికెట్ల ధరల పెంపుపై రేవంత్ షరతు

మొదటిపేజీ తరువాయి

అంతే ప్రాధాన్యత ఇస్తాం" అని ఆయన అన్నారు. సినీ కార్మికుల సంక్షేమంపై సీఎం పలు కీలక హామీలు ఇచ్చారు. "కృష్ణా నగర్‌లో మూడు నుంచి నాలుగు ఎకరాల్లో కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాల నిర్మిస్తాం. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్ కూడా అందిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు ఉచిత వైద్యం కూడా అందిస్తాం" అని చెప్పారు. తన మాటకు కట్టుబడి కృష్ణానగర్‌కు వచ్చానని గుర్తుచేసిన రేవంత్.. "కార్మికుల కోసం ప్రభుత్వం చేయాల్సిన పనులు చేస్తాం. వెల్ఫేర్ ఫండ్‌కు 10 కోట్లు ఇస్తున్నాం. కష్టాల్లో ఉన్న కార్మికుల కోసం ఆ నిధులు వినియోగించండి" అని అన్నారు. అంతేకాకుండా, "సినిమా టికెట్ రేట్లు పెంచాలంటే కార్మికులకు 20 శాతం వాటా తప్పనిసరి. ఆ వాటా వెల్ఫేర్ ఫండ్‌కు బదిలీ అవ్వాలి. లేదంటే టికెట్ ధరల పెంపుకు జీఓ ఇవ్వం" అని స్పష్టం చేశారు. నిర్మాతలు, కార్మికులు కుటుంబ సభ్యుల్లా ఉండాలని సూచించారు. ఫైటర్స్, టెక్నీషియన్ల నైపుణ్యం పెంచేందుకు ఫ్యూచర్ సిటీలో భూమి కేటాయిస్తామని తెలిపారు. "మీకు అవసరం ఉన్నప్పుడు మీకు అందుబాటులో ఉంటా. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెన్నంటి ఉంటుంది" అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.



# రేవంత్ డైరెక్షన్‌లో కవిత

- ప్రజలు ఆమెను పట్టించుకోరు
- జాగృతి యాత్ర తీహార్ జైలుకు దారి తీస్తుంది
- ఆమె గతంలో బెదిరింపులతో డబ్బు వసూలు చేశారు
- బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శలు

హైదరాబాద్, ప్రజాస్వరం



తెలంగాణ రాజకీయాల్లో ఇటీవలి పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. బీఆర్‌ఎస్ నుంచి సస్పెండ్ అయి, రాజీనామా చేసిన కల్వకుంట్ల కవిత 'జనం బాట' యాత్రకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ యాత్ర ప్రారంభానికి సమయంలోనే బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆమెపై తీవ్ర ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో కవిత నడుస్తున్నారని, కల్వకుంట్ల కుటుంబం అణగారిన వర్గాలను అణచివేస్తోందని ఆరోపించారు. ఈ ఆరోపణలు రాజకీయంగా ఎంత నిజం? కవిత యాత్ర వెనుక ఏ వ్యూహం? రేవంత్‌తో ఏమైనా లింక్ ఉందా? అన్న చర్చ జరుగుతోంది.

బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ కవితపై ఫైర్ అయ్యారు. జాగృతి అధ్యక్షురాలైన కవిత.. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు నడుస్తున్నారని, "అసలు కవిత ఎవరు? జాగృతి ఏంటి?" అని ప్రశ్నించారు. గతంలో కవిత వేధింపుల భయంతో కాంట్రాక్టర్లు పారిపోయారని, జాగృతి యాత్ర తీహార్ జైలుకు దారి తీస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా, బీసీ, ఎస్సీ, ఎస్టీ ఫీజు రీయింబర్స్‌మెంట్ మెంట్‌ను ఆపినది కల్వకుంట్ల కుటుంబమేనని, అణగారిన వర్గాలు ఎదగకూడదనే కుటిల ఆలోచనలతో పని చేస్తున్నారని విమర్శించారు. "ఒక జనరేషన్ మొత్తాన్ని అణగదొక్కింది కల్వకుంట్ల కుటుంబం" అని ఆరోపించి, ఎమ్మెల్సీ కవిత రాజీనామాను మండలి చైర్మెన్‌కు బీజేపీ తరపున లేఖ రాస్తున్నామని ప్రకటించారు.

కవిత యాత్రలో బీసీ రిజర్వేషన్లు, సామాజిక న్యాయం ప్రధాన అంశాలు. బీజేపీ ఎంపీలు (రాష్ట్రంలో 8 మంది) రాజీనామా చేస్తే బీసీ బిల్లు పాస్ అవుతుందని కవితే స్వయంగా డిమాండ్ చేశారు. ఇది బీజేపీకి సవాలు. అరవింద్ ఆరోపణలు దీనికి ప్రతిస్పందనగా కనిపిస్తున్నాయి. కవితను 'కాంగ్రెస్ సహాయకురాలు'గా చిత్రీకరించి, బీసీల్లో ఆమె ప్రభావాన్ని తగ్గించాలనే ప్రయత్నం. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కూడా బీఆర్‌ఎస్ పాలితంలో కొన్ని సమస్యలు ఉన్నాయి, కానీ ఇది పూర్తిగా కల్వకుంట్ల కుటుంబం మాత్రమే కారణం కాదు; బడ్జెట్, అడ్మినిస్ట్రేటివ్ అంశాలు కూడా ఉన్నాయి.

కవిత తన రాజకీయ భవిష్యత్తుపై కీలక అడుగు వేశారు. 'జనం బాట' (జాగృతి జనం బాట) పేరుతో తెలంగాణ వ్యాప్తంగా సుదీర్ఘ యాత్రకు శ్రీకారం చుట్టారు. నిజామాబాద్‌లోనే ప్రారంభమైన ఈ యాత్ర.. ఒక్టోబర్ 25 నుంచి 2026 ఫిబ్రవరి 13 వరకు నాలుగు నెలలు కొనసాగుతుంది. 33 జిల్లాలు, 119 కొనసీలెన్సీలు కవర్ చేస్తూ.. మహిళలు, రైతులు, యువత, ఇంటెలెక్చువల్స్‌తో సమావేశాలు, గ్రామాల్లో రాత్రి బస, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. విశేషం.. తండ్రి కేసీఆర్ ఫోటో లేకుండా, ప్రొఫెసర్ జయశంకర్ ఫోటోతో మాత్రమే యాత్ర సాగుతోంది. బీఆర్‌ఎస్‌లో 'అవినీతి', కుటుంబ గొడవలు (హరీష్ రావు, సంతోష్ రావు మీద ఆరోపణలు) కారణంగా రాజీనామా చేసిన తర్వాత.. 'సామాజిక తెలంగాణ అంశాలపై కవిత ఫోకస్ పెట్టారు. మరి కవిత యాత్ర సక్సెస్ అవుతుందా? ఆమె వ్యూహం ఏమిటి అన్నది వేచి చూడాలి.



# 'తమ్మిడిహెట్టి' ప్రణాళికలు సిద్ధం చేయండి

- సుందిళ్ల వరకు నీటి తరలింపు
- 80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు
- చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్, ప్రజాస్వరం

తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేం దుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

## మా సిద్ధాంతం ఓడిపోలేదు..
# ఓడించడం ఎవరితరం కాదు

మొదటిపేజీ తరువాయి

లొంగుబాటుతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ అని చెప్పాలి. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ పిలుపు మేరకు జనజీవన స్రవంతిలో కలువడానికి పుల్లూరు ప్రసాదరావు, బండి ప్రకాష్ లు లొంగిపోయారని తెలిపారు.

ఆరోగ్యకరమైన సమస్యలు, మోకాళ్ళ నొప్పులతో పాటు మరికొన్ని కారణాలు చేత ప్రసాద్‌రావు లొంగిపోయాడని ఆయన వెల్లడించారు. 17 ఏళ్ళ పాటు కేంద్ర కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ప్రసాదరావు పై 25 లక్షలు రివార్డు, బండి ప్రకాష్ పై 20 లక్షల రూపాయలు రివార్డులు వారిద్దరికి అందజేస్తామని తెలిపారు. ఈ ఏడాది 427 మంది మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ వెల్లడించచారు. ప్రసాదరావు అలియాస్ చంద్రన్న మాట్లాడుతూ.. మాది లొంగుబాటు కాదు అభివృద్ధిలో కలిసి పనిచేయడానికి వచ్చామన్నారు. ఇప్పటివరకు ఉద్యమంలో పీడిత ప్రజల కోసమే పని చేశాను, భవిష్యత్తులో కూడా ప్రజల కోసమే పని చేస్తానని, మా సిద్ధాంతం ఓడిపోలేదు, ఓడించడం ఎవరితరం కాదని ఆయన వ్యాఖ్యానించారు. మా భావాజాలంతో భవిష్యత్తులో మరింత మంది ముందుకు వచ్చే అవకాశం ఉందని, ప్రజల మధ్య ఉండి సేవ చేయాలనుకున్నానని ఆయన తెలిపారు. మావోయిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి అలియాస్ దేవ్ జీ ఎన్నుకున్నారని, దేవ్‌జిని సపోర్ట్ చేస్తున్నానని, ఆయుధాలను పార్టీకి ఇచ్చి వచ్చానని ఆయన వెల్లడించారు. మావోయిస్టులు మా అన్నదమ్ములని సీఎం రేవంత్ పిలుపునివ్వడంతో ముందుకు వచ్చామని, జనంలో ఉంటూ జనం కోసం పని చేస్తామన్నారు.



# హైదరాబాద్ అభివృద్ధి కోసం బిజెపిని గెలిపించండి

మొదటిపేజీ తరువాయి

నేతృత్వంలో 'మాస్ కాంపెయిన్' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నేతలు ప్రతి ఓటరునూ కలుసుకుని ఓట్లు అభ్యర్థించేలా పాదయాత్రలు ఘనంగా నిర్వహించారు. ఎన్ రామచంద్రరావు ఎర్రగడ్డ డివిజన్‌లో పాదయాత్రలో పాల్గొన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శ్రీనగర్ కాలనీ, ఎల్లారెడ్డిగూడలో, ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్రంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు సహా సీనియర్ పార్టీ నేతలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నేతలు మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన విధానాలపై మండిపడ్డారు. ఇప్పటివరకు బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లకు అవకాశం కల్పించారని, ఈసారి బీజేపీకి అవకాశం ఇస్తే జూబ్లిహిల్స్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. పదేండ్లు బీఆర్‌ఎస్, రెండేండ్లుగా కాంగ్రెస్ జూబ్లిహిల్స్ నియోజకవర్గాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. గడపగడపకూ తిరుగుతూ ఓటర్లకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మోసాలను వివరించారు. ఆరు గ్యారంటీలు సహా ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని కాంగ్రెస్‌ను దుయ్యబట్టారు. అభ్యర్థిని నిలబెట్టకుండా కాంగ్రెస్‌తో ఎంఐఎం లోపాయికారీ ఒప్పందంపై మండిపడ్డారు. అధికారంలో ఎవరు ఉంటే వారితో కలిసిపోతూ హైదరాబాద్ అభివృద్ధిని ఎంఐఎం అడ్డుకుంటుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్, ఎంఐఎం అనైతిక పొత్తుతో ఎదురయ్యే సమస్యలను వివరించారు. రౌడీషీటర్లను ప్రోత్సహిస్తూ, కబ్జాలకు పాల్పడే వ్యక్తులకు ఈ రెండు పార్టీలు కొమ్ముకాస్తున్నాయని మండిపడ్డారు. ఎన్నికల పోటీలో లేకుండానే జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో పెత్తనం అంతా ఎంఐఎం చేస్తుందని ఆరోపించారు. నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్యలు, మంచినీటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గుండాయిజం, కబ్జాలు, రౌడీషీటర్ల నుంచి రక్షణ కల్పిస్తామని పేర్కొన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సహకారంతో జూబ్లిహిల్స్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. రోడ్లు, విద్యుత్ సమస్యలు



పరిష్కరిస్తాం.. అవసరమైన చోట బస్తీ దవాఖానాల ఏర్పాటు, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్స్ ఏర్పాటు చేస్తామని ప్రజలకు వివరించారు. ప్రజల కష్టాలు, ఇబ్బందులు ఆరా తీస్తూ కమలం గుర్తుకు ఓటు వేసి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ నేతలు ప్రచారం చేశారు. బీజేపీకి ఓటు వేసి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు

## 1.27 ఎకరాల స్థలాన్ని కాపాడిన హైడ్రా

మొదటిపేజీ తరువాయి

హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు.

రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ మండలం, కర్మన్‌ఘాట్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్కును కబ్జా చేశారంటూ స్థానిక అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. లే అవుట్‌లో పార్కు స్థలంగా చూపించి, ఆ తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విచారిణ జరిపి ఆక్రమణలను తొలగించారు. చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ఆక్రమణకు గురికాకుండా కాపాడినట్లు తెలియజేస్తూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. అదేవిధంగా, శేరిలింగంపల్లి జోన్, చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారాం కాలనీలో సుభాష్‌నగర్ పేరుతో 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ లే అవుట్ వేసింది. ఇందులో 700 గజాల స్థలాన్ని ప్రజావసరాల కోసం కేటాయించారు. పేద ప్రజల కోసం ఉద్దేశించిన లే అవుట్‌లో కొందరు బడాబాబులు ఆక్రమణలకు పాల్పడ్డారు. ప్రజావసరాల కోసం కేటాయించిన స్థలాన్ని ప్లాటుగా మార్చారు. ఈ ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, హైడ్రా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

# తెలంగాణకు హై అలెర్ట్..

మొదటిపేజీ తరువాయి

చూపనున్నట్లు, ప్రత్యేకించి ఏపీతో పాటు.. తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని హెచ్చరించింది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, ఈ రెండు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసినట్లు ఐఎండీ (IMD) తెలిపింది. అక్కడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం లేకుండా బయటకు వెళ్లరాదని సూచించింది. అలాగే, రాష్ట్రంలోని పలు ఇతర జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ కూడా ప్రకటించబడింది. వచ్చే గంటల్లో గాలివానలు, పిడుగులు, భారీవర్షాలు సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ హెచ్చరికలు ఉదయం 9 గంటల వరకు కొనసాగుతాయి అని ఐఎండీ తెలిపింది. వర్షాల తీవ్రతను బట్టి, అవసరమైతే మరిన్ని జిల్లాలకు కూడా హెచ్చరికలు జారీ చేసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విపత్తు నిర్వహణ శాఖ ఇప్పటికే అన్ని జిల్లాలకు అప్రమత్తత సూచనలు పంపింది. తుఫాన్ కారణంగా రహదారులపై నీటిమునిగే ప్రమాదం ఉండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.





## పోలీసుల అమరవీరుల వార్షికోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి.

- **ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి.**

**ఖమ్మం,అక్టోబర్ 28 (ప్రజాస్వరం):**

పోలీసుల అమరవీరుల వార్షికోత్సవంలో భాగంగా ఈ నెల 31 న నేలకొండపల్లి మండలం మార్కెట్ యార్డులో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి సోమవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరానికి యువతీ, యువకులు, ప్రజాప్రతినిధులు, మండలంలోని ఆయా గ్రామాలలో అందుబాటులో ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేసి తమ మానవత్వాన్ని చాటుకోవాలని తెలిపారు. మనం రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితి నుండి, ఒక నిండు ప్రాణాన్ని కాపాడగలమని బాధ్యతగా పెద్ద ఎత్తున పాల్గొని ఈ రక్తదాన శిబిరాన్ని అత్యంత విజయంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ, కూసుమంచి సీఐలు మురళీ,సంజీవ్,స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ కారణంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సుడిగాలి పర్యటన

**యారాడ,అక్టోబర్ 28(ప్రజాస్వరం):**

యారాడ ప్రాంతంలో ఇరిగిపోయిన కొండచరియలు,లోతట్టు ప్రాంతాల్లో నిల్వ ఉన్న వర్షపు నీరు, డ్రైనేజ్ వాటర్ ఓవర్‌ఫ్లో అవుతున్న ప్రాంతాలను మరియు ఇతర ప్రభావిత ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించి బాధితులను పరామర్శించారు.స్థానిక ప్రజల పరిస్థితిని తెలుసుకొని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా లోతట్టు ప్రాంతాల వారు అందరూ అప్రమత్తంగా ఉండాలి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, తీరప్రాంత ప్రజలు అధికారులు ఇచ్చే సూచనలను కచ్చితంగా పాటించాలి డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి మాట్లాడుతూ అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉండి స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు,పల్లా శ్రీనివాసరావు పులి వెంకటరమణారెడ్డి మొల్లి పెంట రాజు,బుల్లెట్ శ్రీను,చోడిపిల్లి ముసలయ్య,కొవిరి హరి కృష్ణ,మాధవ్ ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది, జివిఎంసి సిబ్బంది,బంక సాయి ,రెడ్డి సన్యాసి రావు,కూటమి నాయకులు పాల్గొన్నారు









## వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు...!

- **ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు**
- **బైక్ ర్యాలీలతో హోరెత్తిన ఉమ్మడి ఖమ్మంజిల్లా**
- **రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ**
- **వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఖమ్మం ఎంపీ ఆర్ఆర్ఆర్**

**ఖమ్మం,అక్టోబర్ 28 (ప్రజాస్వరం):**

వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు.... తరించే నీవాళ్లు... స్మరిస్తూ అయినోళ్లు ... నేల తల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హెూరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలు, భారీ హెర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతీ పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు. ఖమ్మం,కూసుమంచిక్యాంపుకార్యాలయాల్లో.... మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై కేక్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా.... ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. వరంగల్ క్రాస్ రోడ్డులో వెంపటి రవి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో భూక్య సురేష్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిరుమలాయపాలెం మండలంలో బెల్లం శ్రీను ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముదిగొండ మెయిన్ సెంటర్ లో దేవరపల్లి అనంత రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఎం.వి. పాలెంలో మందపల్లి నాగమణి ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను నిర్వహించారు. గ్రెయిన్ మార్కెట్ ఏరియాలో భీమనాథుల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో, ఖమ్మం ఖానాపురంలో ని శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అయ్యప్పస్వాములకు డీసీసీ నాయకులు గుర్రాల శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాల్వఒడ్డులో అన్న క్యాంటీన్ లో మద్ది కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ ఆధ్వర్యంలో రామన్నపేటలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఖమ్మం నగరంలో పారా ఉదయ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, బాణాసంచాలను కాల్చారు. మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథబాబు ఆధ్వర్యంలో వెంకటగిరిలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలో ఉడుముల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, బైక్ ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు. సింగరేణి మండలంలో జరిగిన శీనన్న జన్మదిన వేడుకల్లో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు.ఇంకా అనేక ప్రాంతాల్లో శీనన్న జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.









## ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ కీ వివరణ

- **షాబాద్ తహసీల్దార్ ఎండీ అన్వార్**

**షాబాద్,అక్టోబర్ 27(ప్రజాస్వరం):**

షాబాద్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆకస్మిక తనిఖీ చేసిన విషయం తెలిసిందే. దీనికి వివరణగా మంగళవారం షాబాద్ తహసీల్దార్ ఎండీ అన్వార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన విభాగ సమావేశానికి హాజరైన సమయంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తనిఖీ చేసాడని అన్నారు. డిప్యూటీ తహసీల్దార్ మధు అనారోగ్య సమస్య కారణంగా హాస్పిటల్ కీ వెళ్లాడని, మిగతా సిబ్బంది ఆర్ డి ఓ కార్యాలయానికి ఓటరు జాబితా సవరణ మీద వెళ్లారని తెలిపారు.ఎమ్మెల్యే పరిశీలనలో హాజరు రిజిస్టర్ లో సంతకలు లేవని అన్నారు. దీనికి బదులుగా గత 15 రోజులుగా 22(ఏ) నిషేధిత జాబితా ఆస్తుల (పి ఓ బి) రూపాకల్పనలో, తయారు చేయడంలో భాగంగా కార్యాలయ సిబ్బంది ఉన్నారన్నారు. గత 15 రోజులనుంచి ఒత్తిడిలో, అత్యవసరంగా పనులను నిర్వహించడంతో సంతకాలు చేయలేదని, పనికి ఒత్తిడి తప్ప మరి ఏ ఓ ఇతర కారణాలతో కార్యాలయ సిబ్బంది రాకుండా ఉండడం గాని జరగలేదని అన్నారు. గత 15 రోజులుగా పగలనక, రాత్రానక అర్ధరాత్రి వరకు, సెలవు రోజులలో కూడా పని చేస్తూ,తీవ్ర ఒత్తిడి వల్ల ఒకరు, ఇద్దరు మాత్రమే సంతకాలు చేయలేదని అన్నారు.ప్రజలకు అందరికి సేవ చేయడంలో రాజి లేదని అన్నారు.









## విద్యార్థుల మానవహారం ఆకట్టుకుంది

**కాప్రా,అక్టోబర్ 28(ప్రజాస్వరం):**

పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల సందర్భంగా కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కుషాయిగూడ పోలీస్ స్టేషన్ నుండి రాధిక చౌరస్తా వరకు స్థానిక వివిధ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతంగా పూర్తి చేశారు. రాధిక చౌరస్తా వద్ద పోలీస్ అమరవీరుల త్యాగాలకు సంఘీభావంగా విద్యార్థులు భారీ మానవహారం ఏర్పాటు చేసి దేశభక్తి నినాదాలతో మార్మోగించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఉప పోలీస్ కమిషనర్ వెంకటరమణ, కుషాయిగూడ సహాయ పోలీస్ కమిషనర్ వెంకట్ రెడ్డి,సిఐ ఎల్. భాస్కర్ రెడ్డి,ఇన్స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి,వెంకన్న,శ్రీనివాస్,సాయిలు, విజయ,సతీష్ పాల్గొన్నారు. కుషాయిగూడ విభాగంలోని ఇతర పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని అమరవీరులను స్మరించారు.



# సమస్యలు పరిష్కరించాలి



- **మున్సిపల్ అధికారికి వినతి**

**మేడ్చల్, ప్రజాస్వరం :**

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని ఉమానగర్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉమా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మున్సిపల్ ప్రత్యేక అధికారి నారాయణ రావ్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమా నగర్ లో మంచినీరు వారానికి ఒకసారి రావడం వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రతిరోజు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే విధంగా ఉమా నగర్ కాలనీలో సిసి రోడ్లు గుంతల మయంగా మారడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఉందని, మోరీల నుండి మురికి నీరు బయటకు వస్తుందని ఆరోపించారు. వెంటనే సిసి రోడ్డుకు మరమ్మత్తులు చేసి డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని కోరారు. పలు ప్రాంతాలలో సీసీ రోడ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉందని, మిగతా సిసి రోడ్డు పనులను పూర్తి చేయాలని, ఉమా నగర్ కాలనీలో ఉమా నగర్ కాలనీలోని పలు ప్రాంతాలలో , ఈ విషయంలో పది సార్లు అధికారుల దృష్టి తీసుకు వచ్చిన ఫలితం లేకుండా పోతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ప్రదీప్ వెంకటేష్ గౌడ్ జి నరేందర్ రెడ్డి, ఎం చంద్రశేఖర్ రెడ్డి అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.




# ఉత్సాహంగా హాలోవీన్ డే

**శామీర్‌పేట, అక్టోబర్ 28(ప్రజాస్వరం) :**

తుర్కపల్లిలోని సెయింట్ మేరీస్ సెంట్రల్ పాఠశాలలో మంగళవారం హాలోవీన్ డేను ఉత్సాహంగా, ఆనందభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భిన్నమైన వేషధారణలతో ఫ్యాన్సీ డ్రస్ పాల్గొని పాఠశాల ప్రాంగణాన్ని రంగుల హోరుగా మార్చారు. చిన్నారులు తమ ప్రియమైన పాత్రల వేషధారణలో పాల్గొని సృజనాత్మకతను అద్భుతంగా ప్రదర్శించారు. హాలోవీన్ పండుగ మొదటగా పాశ్చాత్య దేశాలలో, ముఖ్యంగా అమెరిక, యూరోప్ దేశాల్లో జరుపుకునే ఒక పండుగ. కాలక్రమేణా ఈ పండుగ ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతూ, ఇప్పుడు మన దేశంలోనూ పిల్లలు ఆసక్తిగా జరుపుకుంటున్నారు. ఇలాంటి విదేశీ సాంస్కృతిక వేడుకలు కూడా మన దేశ విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆనందం బృందస్ఫూర్తి పెంపొందించడంలో దోహదం చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పంప్కిన్ అలంకరణ హాలోవీన్ ప్రదర్శన వంటి వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పంప్కిన్ అలంకరణ కార్యక్రమంలో పంప్కిన్లను అందంగా అలంకరించి తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. హాలోవీన్ ప్రదర్శనలో విద్యార్థులు భయానక రంగురంగుల వేషధారణలతో ప్రదర్శన ఇచ్చి వేడుకను మరింత ఆకర్షణీయంగా మార్చారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఉత్సాహం సృజనాత్మకతను ప్రశంసిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు వారి వ్యక్తిత్వ వికాసానికి బృందస్ఫూర్తి పెంపుదలకు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన తిరుపతి రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ పరప్రసాద్ రెడ్డి విద్యార్థులను అభినందించి, వారి ప్రతిభను మెచ్చుకున్నారు. చివరిగా ఇంచార్జ్ గ్రేస్ రెడ్డి, గౌసియా విద్యార్థులను అభినందిస్తూ హాలోవీన్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

# వికారాబాద్‌లో విజిలెన్స్ వారోత్సవాలు







**వికారాబాద్, అక్టోబర్ 28(ప్రజా స్వరం):**

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు 2025 లో భాగంగా డైరెక్టర్ జనరల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శిఖగోయల్ ఆదేశానుసారం హైదరాబాద్ రూరల్ యూనిట్ రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి నిజాయితిగా ఉండాలని, ప్రభుత్వ శాఖ ల ద్వారా చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ఎటువంటి లోపం లేకుండా బాధ్యతతో, అవినీతి రహితంగా, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు విజిలెన్సు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. "విజిలెన్సు అందరి బాధ్యత" అనేది ఉద్యోగులు గుర్తించాలి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా సర్వీస్ లో చేరినప్పుడు కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పని చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి శాఖ ఉద్యోగి తన పరిధి లో చేయాల్సిన సేవలు అందించాలని అన్నారు. ప్రజలకు సేవలు పొందే హక్కు ఉందని, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు అవినీతి లేకుండా ,ఎటువంటి ప్రతి ఫలం ఆశించకుండా సుపరిపాలన అందించాలని అన్నారు. జిల్లా కేంద్రం నుండి గ్రామం వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మంచి సేవలు అందించాలని సూచించారు. ప్రతి సంవత్సరం విజిలెన్స్ వారోత్సవాలు జరపాలని, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ యొక్క ఉద్దేశాలను ప్రతి మండలంలో ప్రతి గ్రామంలోని పౌరులకు చేరే విధంగా అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. "ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తో విధి నిర్వహణలో నిజాయితీ తో కూడిన సేవలను అందించడం, పారదర్శకతను పాటించడం, బాధ్యతయుతంగా వ్యవహరించడం, ప్రభుత్వ సహాయం కోసం వచ్చే వారి హక్కులను కాపాడుతూ న్యాయ సూత్రాలకు అనుగుణంగా సేవలను అందించడానికి కట్టు బడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు." ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, (లోకల్ బాడీస్) అదనపు కలెక్టర్ సుదీర్, ఆర్ డి ఓ మంగీ లాల్ , విజిలెన్స్ అధికారులు రఘు రామ్ , శ్రీనివాస్ రావు ,వెంకట్ రెడ్డి , కలెక్టరేట్ ఏ ఓ పర్వీన బేగం, వివిధ శాఖల జిల్లా అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



**శామీర్ పేట, అక్టోబర్ 28 (ప్రజాస్వరం) :**

శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శామీర్ పేట గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా అల్వాల్ కు చెందిన చిన్ని పెద్దమ్మ చంద్రయ్య దంపతులు 25 బియ్యం, అలాగే తుంకుంట గ్రామానికి చెందిన బాబురావు దంపతులు 25 కిలోల బియ్యం అందజేశారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.








# గ్రామ సంఘాల బలోపేతానికి చర్యలు

**వికారాబాద్, అక్టోబర్ 28 (ప్రజా స్వరం ) :**

వికారాబాద్ జిల్లాలోని మహిళా గ్రామ సంఘాల బలోపేతానికి అధికారులు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మహబూబ్ నగర్ మహా సమాఖ్య నుండి సీనియర్ సిఆర్పిలు, వికారాబాద్ జిల్లాకు రావడం జరిగింది. వీరిని జిల్లా సమాఖ్య నందు సమావేశపరిచి అడిషనల్ కలెక్టర్, డిఆర్డిఏ అండ్ అడిషనల్ డి ఆర్ డి ఓ, డి పి ఎం ఏపిఎమ్స్ సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలో ఉన్న గ్రామ సంఘాలకు మండల సమాఖ్యల బలోపేతం గురించి,15 రోజుల చొప్పున పంపించడం జరిగింది. వీరు గ్రామ సంఘం లోని సంఘాల పటిష్టతపై , బుకీపింగ్, పేదరిక నిర్మూలనపై ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి చర్చిస్తూ సంఘాలు బలోపేతం కావడానికి ఎజెండా చర్చించి వాటిని మెరుగుపరుచుటకు తోడ్పడుతారు. అలాగే మండల సమాఖ్య నందు మండల సమాఖ్య సమావేశ విధానము మరియు ప్రణాళికలు సలహాలు సూచనలు ఇస్తూ, ప్రతి మండల సమాఖ్యలో రెండు రోజులు మరియు గ్రామ సంఘంలో రెండు రోజులు మొత్తం 15 మండల సమాఖ్యలు 13 గ్రామ సమాఖ్యలు 14 రోజులు సమావేశాలు ఏర్పాటు చేసి,15వ రోజు జిల్లా సమాఖ్య నందు రివ్యూ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సుధీర్ , డి ఆర్ డి ఓ శ్రీనివాస్, అడిషనల్ డి ఆర్ డి ఓ ,నర్సింలు, డిపిఎం నర్సింలు, ఏపీఎం లు , సవిత, రాజు, మధుకర్, గోపాల్, బాలయ్య, సీసీలు, వివో ఏలు, సిఆర్పిలు పాల్గొన్నారు.

# చెత్త లారీల రాకపోకలను నియంత్రించండి

## జవహర్ నగర్ ట్రాఫిక్ సీఐకి బీజేపీ నాయకుల వినతి

**జవహర్ నగర్, అక్టోబర్ 28, ప్రజాస్వరం :** జవహర్ నగర్ లోని బాలాజీ నగర్ ప్రధాన రహదారి నుండి విచ్చలవిడిగా జిహెచ్ఎంసి చెత్త లారీలు తిరుగుతుండడంతో సాధారణ ప్రయాణికులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి నాయకులు అన్నారు. మంగళవారం ఈరోజు జవహర్ నగర్ బిజెపి పశ్చిమ శాఖ అధ్యక్షుడు కమల్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సైదులు, ట్రాఫిక్ సీఐ శివశంకర్ కలిసి జవహర్ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్ చెత్త లారీల పైన ఫిర్యాదు చేశారు. బాలాజీ నగర్ ప్రధాన రహదారి నుంచి నగరం నుంచి చరిత్ర తీసుకొచ్చే లారీలకు అనుమతి లేకుండా విచ్చలవిడిగా వాహనాలు రాకపోకలు సాధిస్తుండటంతో స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని దీనిపై వెంటనే దృష్టి సారించి వాహనాల రాకపోకలను నియంత్రించాలని వారు అధికారులను దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ లో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు మరాఠి బాబు, బీజేవైఎం మాజీ అధ్యక్షులు రామ్ నాయక్, బిజెపి ప్రధాన కార్యదర్శి వేపుల సన్నీ, గిరిజన మోర్చా అధ్యక్షులు రాజు నాయక్, బిజెపి కార్యవర్గ సభ్యులు ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలకు నిధుల మంజూరుపై హర్షం

- **కొమ్ము వినోద్ కుమార్**

**శామీర్‌పేట, అక్టోబర్ 28 (ప్రజాస్వరం) :** నూతనంగా ఏర్పాటైన కొత్త మున్సిపాలిటీలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మూడు కొత్త మున్సిపాలిటీలు అలియాబాద్, మూడుచింతలపల్లి, మున్సిపాలిటీలకు ఒక్కో మున్సిపాలిటీకి రూ.15 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేయడం పట్ల ఆలియాబాద్ మున్సిపల్ యాడారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమ్ము వినోద్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా ఆయన మజీద్ పూర్ లోమాట్లాడుతూ ఈ నిధులతో కొత్త మున్సిపాలిటీలు మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్తాయని యాడారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొమ్ము. వినోద్ కుమార్ మాట్లాడుతూ. ఉమ్మడి మండలంలోని, అలియాబాద్ మున్సిపాలిటీ, ఒక్కో మున్సిపాలిటికి రూ.15 కోట్ల చొప్పున నిధులు విడుదల చేస్తు సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. ఈ నిధులతో ఆయా మున్సిపాలిటీల్లో ఉన్న సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, చెరువుల మరమ్మతులకు ఆయా గ్రామాల లింక్ రోడ్లను వేయడా నికి ఈ నిధులను వాడుకోవచ్చని అన్నారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలి టీలకు నిధులు లేకపోవడంతో స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నిధులు మంజూరు చేశారని, ఇందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు వారు తెలియజేశారు. అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త మున్సిపాలిటీల అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపేట వేస్తుందన్నారు. రాబోయే స్థానిక, మున్సిపల్, కార్పోరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుతుందని అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ విజయభేరి మోగిస్తుందని జోస్యం చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి మరో 10 ఏళ్ళు ఆయనే సీఎంగా ఉంటారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుంకి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోళ్ల ఫారాల బలికి వీధి కుక్కలు

- **వాహనదారులకు ప్రమాదం**

**దౌల్తాబాద్, అక్టోబర్ 28( ప్రజాస్వరం) :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో వీధి కుక్కల ఉచ్చాటన తీవ్రంగా పెరిగింది. కోళ్ల ఫారాల యజమానులు చనిపోయిన కోళ్లను ఫారాల సమీపంలోనే పడేస్తుండటంతో ఆ మృత కోళ్ల వాసనకు ఆకర్షితమైన వీధి కుక్కలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుతున్నాయి. ఈ కుక్కలు రాత్రివేళల్లో వాహనాలపై దూకి దాడులు చేయడం, వాహనదారులను వెంబడించడం వంటి ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. దీని వల్ల వాహనదారులు రోడ్డుపై ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉంది. దీపాయంపల్లి, దొమ్మాట, గాజులపల్లి మహ్మద్ షాపూర్ గ్రామాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. గత కొన్ని రోజులుగా కోళ్లపై దాడులు చేసి చంపిన కుక్కలు ఇప్పుడు వాహనదారులపైకి కూడా విరుచుకుపడుతున్నాయని స్థానికులు తెలిపారు. రైతులు మండల అధికారులను కోరుతూ - చనిపోయిన కోళ్లను సురక్షితంగా పాతిపెట్టే చర్యలు తీసుకోవాలని, వీధి కుక్కలను పట్టుకునే ప్రత్యేక బృందాలను నియమించాలని, ప్రజల ప్రాణాలకు ముప్పు తలెత్తకముందే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన తప్పనిసరి



- **మండల వ్యవసాధికారి సాయికిరణ్**

**దౌల్తాబాద్ అక్టోబర్ 28 ప్రజాస్వరం :** పత్తి పంట అమ్ముకునే సమయంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం కపాస్ కిసాన్ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది మండల వ్యవసాయాధికారి సాయికిరణ్ పేర్కొన్నారు. మంగళవారం దౌల్తాబాద్ రైతువేదికలో కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు స్మార్ట్ఫోన్లలో ఈ యాప్ డౌన్లోడ్ చేసుకొని తమ వివరాలు నమోదు చేసుకోవాలని రైతులు పత్తి విక్రయానికి ముందు ఈ యాప్ లో స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. రైతులు తమ జిల్లాలో ఏ మిల్లులో అయిన పత్తి అమ్ముకోవడానికి స్లాట్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ అనంతరం సదరు మిల్లులో విక్రయాలకు అనుగుణంగా తేది, సమయాన్ని యాప్ ద్వారా రైతుకు తెలియజేస్తామన్నారు. రైతులు విక్రయాల కోసం పడిగాపులు కాయకుండా సమయానికి తీసుకెళ్లి పత్తి విక్రయించవచ్చన్నారు.రానున్న తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరో మూడు రోజుల పాటు వరి కోతలు వాయిదా వేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి సుగ్రీవ్, ఏఈఓ సునంద తడితరులున్నారు.

# నకిలీ కరెన్సీ కేసులో ఇద్దరికీ జైలుశిక్ష

**పెద్దేముల్, అక్టోబరు 28(ప్రజాస్వరం):** నకిలీ కరెన్సీ కేసులో ఇద్దరికీ పదేళ్ల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున ఇద్దరికి రూ.20 వేల జరిమానా విధించినట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దేముల్ మండల కేంద్రంలోని విజయ బ్యాంకులో 10.03.2016 సంవత్సరంలో గోడల అలవేలు, గణేష్ రెడ్డిలు నకిలీ నోట్లను డిపాజిట్ చేయడానికి బ్యాంకుకు వచ్చారని తెలిపారు. కాగా, అప్పటి మేనేజర్ ఇరువురు తెచ్చిన నోట్లు నకిలీ నోట్లను గుర్తించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో 2016లో పోలీసులు 489(బీ), 489(సి) ఐపీసీ కింద కేసులు నమోదు చేశారు. విచారణ అనంతరం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి ఈ కేసులో ఏ1గా ఉన్న గోడల అరవేలు, ఏ2గా ఉన్న గణేష్‌రెడ్డి అనే నిందితులకు శిక్ష విధించినట్లు తెలిపారు. ఒక్కొక్కరికి 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.10వేల చొప్పున జరిమానా విధించినట్లు చెప్పారు. జరిమాన విధించని పక్షంలో మరో ఆరు నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని వెల్లడించారు. నకిలీ నోట్ల తయారీ, చలామణి వంటి నేరాలకు పాల్పడితే, చట్టం దృష్టిలో తప్పించుకోలేరని ఈ తీర్పు రుజువు చేసినట్లు చెప్పారు. ఈ కేసు విచారణలో కీలక పాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుధాకర్ రెడ్డి, దర్యాప్తు అధికారులు బాలకృష్ణారెడ్డి, నగేష్, కోర్టు సిబ్బందిని అభినందించారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

**జవహర్ నగర్, అక్టోబర్ 28, ప్రజాస్వరం :** రాచకొండ కమిషనరేట్, మల్కాజ్గిరి జోన్, కుషాయగూడా డివిజన్ పరిధిలోని, రాధిక చౌరస్తా వద్ద, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు, పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా, పెద్ద ఎత్తున మానవహారం నిర్వహించి, పోలీసు అమరవీరుల, ఆత్మకు నివాళులర్పించిన పోలీసులు. ఈ కార్యక్రమంలో, మల్కాజ్గిరి జోన్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ, కుషాయిగూడ ఏసీపీ, వెంకటరెడ్డి, పాల్గొని సుమారుగా 500 మందితో, మానవహారం నిర్వహించి పోలీస్ అమరవీరుల వారోత్సవాలను జయప్రదం చేశారు.ఈ కార్యక్రమంలో, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ వెంకటరెడ్డిల తో పాటు, జవహర్ నగర్ పోలీస్ ఆఫ్ ఇన్స్పెక్టర్, సైదయ్య, కుషాయిగూడ, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కీసర ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, చర్లపల్లి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నేరేడ్ మెట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ లు, కుషాయిగూడ డివిజన్ పరిధిలోని, ఐదు పోలీస్ స్టేషన్ల కు సంబంధించిన, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, పలు స్కూల్ల, విద్యార్థిని విద్యార్థులు, పలు సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.






# తూములు మూయడంతో పంట పొలాలు మునిగాయి.. హైడ్రాకు ఫిర్యాదు చేసిన రైతులు



**గండిపేట అక్టోబర్ 28(ప్రజాస్వరం):**

కుంట తూములు మూయడంతో తమ పంట పొలాలు మునిగి పోయాయాని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ గ్రామం పరిధిలోని నరసింహకుంట తూములు మూసేసి.. అలుగు ఎత్తు పెంచడం వల్ల ఎఫ్‌టీఎల్ కంటే ఎక్కువ మొత్తంలో నీరు నిలిచి తమ పంట పొలాలు మునిగిపోయాయని ఆ గ్రామ ప్రజలు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వాస్తవంగా చెరువు ఎంత విస్తీర్ణంలో ఉందో అంతే నీరు నిండేలా చూసి తమ పొలాలను రక్షించాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు. చెరువు స్థాయికి మించి నిండడంతో ఆ నీరు ఔటర్ రింగు రోడ్డు ఎగ్జిట్ 15 వద్ద సర్వీసు రోడ్డును ముంచెత్తుతోందని.. దీంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు.



# గుడిమల్కాపూర్ మార్కెట్ ను అజిత్ నగర్ తరలిస్తాం

- **మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**గండిపేట అక్టోబర్ 28(ప్రజాస్వరం):**

త్వరలో గుడిమల్కాపూర్ మార్కెట్ ను మొయినాబాద్ మండలంలోని అజీజ్ నగర్ కు తరలించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్ తో పాటు పాలక వర్గం మంగళవారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ వివరాలను గండిపేటలో మంగళవారం సాయంత్రం చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ మీడియాకు వెల్లడించారు. చైర్మన్ అధ్యక్షతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కెట్ అభివృద్ధి పనులు, వివిధ సమస్యల పరిష్కారం విషయమై ఆయనకు వివరించారు. సత్వరమే స్పందించిన తుమ్మల అభివృద్ధికి అనువిధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు చైర్మన్ మల్లేష్ ముదిరాజ్ తెలిపారు. త్వరలో మార్కెట్ ని మొయినాబాద్ మండలంలోని అజీజ్ నగర్ కి తరలించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి చెప్పారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మంచి మార్కెట్ నిర్మించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తానని మంత్రి అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మునీర్, శంకర్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నవీన్‌ను గెలిపించండి

**హైదరాబాద్ అక్టోబర్ 28(ప్రజాస్వరం):**



జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మంగళవారం జూబ్లీహిల్స్ నివాసంలో కమ్మ సంఘాల నాయకులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తమ సమస్యలను కమ్మ సంఘాల నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అమీర్ పేట మైత్రీవనంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. నామినేటెడ్ పదవుల్లో సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు కమ్మ సంఘాలు ప్రకటించాయి. నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, కమ్మ సామాజిక వర్గంతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉన్నదని గుర్తు చేశారు. తప్పకుండా ప్రత్యేకమైన స్థానం కల్పిస్తామన్నారు. మైత్రీ వనంలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుతోపాటు కమ్మ సంఘాల నాయకుల విజ్ఞప్తులపై సీఎం సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి ఇన్‌ఛార్జ్ బండి రమేశ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కమ్మ సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

- **శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కల్లెం సూర్య ప్రకాష్**
- **పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి**

**చేవెళ్ల అక్టోబర్ 28(ప్రజాస్వరం):**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కల్లెం సూర్య ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు తో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుంది. పేద విద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు. ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ కళాశాల కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. డిగ్రీ పూర్తి తర్వాత పై చదువులకు వెళ్లాలంటే వారి యొక్క సర్టిఫికెట్స్ వాటిని కళాశాలలు ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బందుల గురి చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ తో పెండింగ్లో పెట్టుకొని మరో ఎన్నికలకు సిద్ధమవుతున్నారని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో విద్యార్థులు గుర్తుకొస్తారు కానీ అధికారం వచ్చినాక విద్యార్థులు గుర్తురారని ఆరోపించారు. ప్రభుత్వము ఇకనైనా విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని మరియు రాష్ట్రంలో గురుకులాలలో ఫుడ్ పాయిజన్లు అవుతున్న పట్టించుకోకుండా ఈ ముఖ్యమంత్రి రోజులు గడుపుతున్నాడు మరియు హాస్టళ్లకు పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు రాష్ట్రంలో పాఠశాలల నుంచి కళాశాలల వరకు ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థ నిర్లక్ష్యం చేస్తే మరో ఉద్యమానికి శ్రీకారం చుడదామని తెలిపి స్కాలర్షిప్ మీరిచ్చే భిక్ష కాదు అది మా హక్కు అని అదే విడుదల చేయకపోతే మీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు విద్యార్థి జీవితాలతో చెలగాటమాడితే బాగుండదని దృష్టిలో పెట్టుకుంటే మంచిదని తెలిపారు విడుదల చేయకపోతే ఎక్కడికక్కడ నీ రాజకీయ అసెంబ్లీ ముట్టడిస్తూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లు మంత్రులను అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ ధారా పవన్ కళ్యాణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్, చందు, వివేకానంద, హరికృష్ణ, ఆకాష్, వెంకటేష్, నరేష్, శివ, రాజేశ్వరి, జేశ్వర్, మణిదీప్, విద్యాతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలిస్తే.. వెయ్యి కోట్ల అభివృద్ధి

- **పుట్టలు.. గుట్టలు.. కష్టాలు నవీన్‌కు తెలుసు**
- **బస్తీల్లో అర్హులైన వారందరికీ ఇళ్లు**
- **సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట**
- **మంత్రి సీతక్క**

**హైదరాబాద్ అక్టోబర్ 28(ప్రజాస్వరం):**

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే వెయ్యి కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ నియోజకవర్గంలో పుట్టలు.. గుట్టలు.. కష్టాలు తెలిసిన వ్యక్తి నవీన్ యాదవ్ అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మంగళవారం ఆమె ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్ననగర్‌తో పాటు పలు బస్తీల్లో క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, 30 సంవత్సరాల క్రితం గత ప్రభుత్వాలు పట్టాలిస్తే అన్నానగర్ బస్తీ ఏర్పాటైందన్నారు. కానీ, గత 10 ఏళ్లలో ఒక్కరికి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం ఇక్కడ ఇళ్లు ఇవ్వలేదని మండిపడ్డారు. జీవో 58 కింద ఇండ్ల పట్టాల కోసం దరఖాస్తులు చేసుకున్నా.. వాటిని కూడా గత పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే బస్తీలో అందరికీ ఇళ్లు అందుతాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు మేలు జరుగుతుందన్నారు. పనిచేసే నవీన్‌కు ఓటు వేయడం వలన పేదలకు ఎన్నో రకాలుగా ఉపయోగం ఉన్నదన్నారు. ఇప్పటికే జూబ్లీహిల్స్‌లో రూ.150 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

**గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆగం చేసింది...**

ఇక గత ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్ల ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. చిన్న చిన్న దూరాలకు ప్రజలు ఆటోలనే ఆశ్రయిస్తారన్నారు. బీఆర్ఎస్ హయంలో ఆటో డ్రైవర్లను ఎన్నో ఇబ్బందులు పెట్టారన్నారు. స్వయంగా కేసీఆర్ ప్రగతిభవన్లోనే ఓలా, ఉబర్ బైక్ సర్వీసులను కేటీఆర్ ప్రారంభించి ఆటో డ్రైవర్ల ఉపాధి దెబ్బతీశారన్నారు. నో పార్కింగ్, ఫిట్మెంట్ ఛార్జీలు పేరుతో ఆటో డ్రైవర్ల జేబులకు చిల్లులు పెట్టారన్నారు. తమ బాధలు చెప్పుకుందామంటే ఆటో డ్రైవర్లను అరెస్ట్ చేశారని గుర్తుచేశారు. కేసీఆర్ నివాసం ప్రగతి భవనం ముందే ఆటో డ్రైవర్ తన ఆటో తగలబెట్టుకున్నాడని వివరించారు. సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్‌కు అండగా నిలవాలని కోరారు.



# ప్రభుత్వ పాఠశాలలో దారుణం.. బాలికల టాయిలెట్‌లో రహస్య కెమెరాలు!

- **కరీంనగర్ జిల్లా ప్రభుత్వ పాఠశాలలో దారుణం**
- **బాలికల టాయిలెట్‌లో రహస్య కెమెరాల గుర్తింపు**
- **గమనించి తల్లిదండ్రులకు చెప్పిన విద్యార్థినులు**
- **రంగంలోకి దిగి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**కరీంనగర్ అక్టోబర్ 28(ప్రజాస్వరం):**

జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాల బాలికల టాయిలెట్‌లో రహస్య కెమెరాలు ఉండటం తీవ్ర కలకలం రేపింది. విద్యార్థినులే ఈ విషయాన్ని గమనించి బయటపెట్టడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. గంగాధర మండలంలోని కురిక్యాల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న కొందరు బాలికలు సోమవారం తమ వాష్‌రూమ్‌లో అనుమానాస్పదంగా లైట్ వెలుగుతున్న ఓ పరికరాన్ని గుర్తించారు. అది రహస్య కెమెరా అని అనుమానించి వెంటనే తమ తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ఆగ్రహంతో పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ వెంటనే గంగాధర ఎస్సై వంశీకృష్ణ, చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్‌లకు సమాచారం అందించారు. పాఠశాలకు చేరుకున్న పోలీసులు, ఆధారాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖకు నివేదిక పంపినట్లు ప్రిన్సిపాల్ మీడియాకు తెలిపారు. బాలికల భద్రత కోసం జిల్లా కలెక్టర్ ఇప్పటికే అన్ని పాఠశాలల్లో 'స్నేహిత క్లబ్స్' వంటివి ఏర్పాటు చేశారని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు.. చర్యలు శూన్యం ఈ ఏడాది జనవరిలో బీఆర్ఎస్ మాజీ నేత, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి చెందిన సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీలోనూ ఇలాంటి ఘటనే జరిగింది. అక్కడి హాస్టల్‌లోని బాత్రూమ్‌లలో రహస్య కెమెరాలు బయటపడటంతో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. అప్పట్లో క్యాంపస్‌ను సందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద, హాస్టల్ యాజమాన్యం నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ నివేదిక ఆధారంగా కాలేజీని మూసివేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని, ప్రైవేట్ కళాశాలలకు కఠిన నిబంధనలు రూపొందించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఆ కేసులో వెంటిలేటర్ అద్దాలపై దొరికిన వేలిముద్రల ఆధారంగా ఇద్దరిని అరెస్ట్ చేసినప్పటికీ, కాలేజీ యాజమాన్యంపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రైవేట్ కాలేజీల కోసం కొత్త నిబంధనలు కూడా రూపొందించలేదు.



# గుండెకు 'ఆరోగ్యశ్రీ' అండ

- **ఐదేళ్లలో వెయ్యి కోట్లకు పైగా ఖర్చు**
- **స్టంట్స్ నుంచి ఆపరేషన్ల వరకు**
- **లక్షా 50 వేల మంది పేషెంట్లకు సాయం**
- **త్వరలో మరింత పటిష్టంగా వ్యవస్థ**

**హైదరాబాద్ అక్టోబర్ 28(ప్రజాస్వరం):**

రాష్ట్రంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం ప్రాణదాతగా నిలుస్తున్నది. ముఖ్యంగా ఖరీదైన గుండె సంబంధిత వ్యాధుల బారి నుంచి లక్షలాది మందిని ఆదుకుంటూ 'గుండె' ధైర్యాన్ని అందిస్తున్నది. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా చికిత్స అందించి పునర్జన్మనిస్తున్నది. గత ఐదేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం గుండె చికిత్సల కోసం సుమారు వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు చేసిందంటే, ఈ పథకం ఎంతమందికి అండగా నిలుస్తోందో అర్థం చేసుకోవచ్చు. అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ఎన్నో కుటుంబాలను ఈ పథకం కాపాడుతున్నది. గతంలో గుండె సమస్యలు, జబ్బులు అనగానే భయాందోళనకు గురయ్యే పేదలు.. ఇప్పుడు ఆరోగ్య శ్రీ కార్డు ఉన్నదనే భరోసా పొందుతున్నారు. స్టంట్స్ నుంచి ఆపరేషన్ల వరకు ఈ పథకం ద్వారా నిర్వహించి పేద ప్రజల కళ్లలో ఆనందాన్ని నింపుతున్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరోగ్య శ్రీ రేట్లను 22 శాతం పెంచారు. దీంతో ఈ కార్డు ద్వారా ఆపరేషన్లు కూడా పెరిగాయని ఆఫీసర్లు చెబుతున్నారు. వివిధ గుండె సమస్యల ప్రొసీజర్లకు ప్రతీ నెల సుమారు రూ.15 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు.

**చికిత్సల్లో అగ్రస్థానం.. పేదలకు వరం**

ఆరోగ్య శ్రీ పథకం కింద అందుతున్న చికిత్సల్లో గుండె సంబంధిత వైద్యానికే ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నది. అత్యధికంగా ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆరోగ్య సమస్య ఇదే కావడంతో, ప్రభుత్వం కూడా నిధుల కేటాయింపులో పెద్దపీట వేస్తున్నది. 2020 నుంచి ఇప్పటివరకు ఉన్న గణాంకాలే ఇందుకు నిదర్శనం. ఈ విభాగం ద్వారా 1,09,537 మందికి పైగా గుండె రోగులకు ఆరోగ్యశ్రీ అండగా నిలిచింది. వారి చికిత్సల కోసం ప్రభుత్వం రూ.629.74 కోట్లు కేటాయించింది. దీంతో పాటు కార్డియాక్ అండ్ కార్డియోథొరాసిక్ వంటి క్లిష్టమైన గుండె ఆపరేషన్లను దాదాపుగా 27,730 మందికి ఈ పథకం ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని అందించారు. ఇందుకోసం రూ. 286.04 కోట్లు వెచ్చించారు. ఈ రెండు విభాగాల ద్వారానే లక్షలాది కుటుంబాలకు ప్రభుత్వం భరోసా కల్పించింది. అత్యంత ఖరీదైన ఈ వైద్యాన్ని ఉచితంగా అందించి, వారిని ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కించడం గమనార్హం.

**కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేస్తూ..**

గుండె జబ్బుల చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నది. స్టంట్లు, పేస్‌మేకర్లు, ప్రత్యేక మందులు, క్యాథ్‌ల్యాబ్ వంటి అత్యాధునిక సాంకేతికత అవసరం. ఇవి సాధారణంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భారంతో కూడుకున్నవి. అయితే ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రభుత్వం ఈ ఖరీదైన వైద్యాన్ని ప్రతి ఒక్కరికీ చేరువ చేస్తున్నది. లక్షలు ఖర్చయ్యే బైపాస్ సర్జరీలు, యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలను కూడా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అందిస్తూ పేదల పాలిట వరంగా మారింది. గుండె సంబంధిత వ్యాధులకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం, ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తున్నది. అత్యవసరమైన, ప్రాణాంతకమైన వ్యాధులకు చికిత్స అందించడంలో ఆరోగ్యశ్రీ ముందుండడం ప్రజలలో ఈ పథకంపై విశ్వాసాన్ని పెంచుతున్నది. ఎన్ని ఆర్థిక సవాళ్లు ఉన్నా, ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదనడానికి ఈ గణాంకాలే నిలువుటద్దం. ఆరోగ్యశ్రీ అనేది కేవలం ఒక పథకం కాదు, లక్షలాది కుటుంబాలకు ఒక ధైర్యం, భరోసా అంటూ వైద్యాధికారులు వివరిస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999